SUPPLIER CODE OF CONDUCT

సరఫరాదారుల ప్రవర్తనా నియమావళి

We require that all factories comply with the following Code of Conduct:
అన్ని కర్మాగారాలు, ఈ క్రింద ఇవ్వబడిన ప్రవర్తనా నియమావళికి లోబడి ఉండాలని మేము ఆశిస్తున్నాం:

Compliance with the Law **చట్టానికి సంబంధించిన పాటింపులు**	Compliance with all laws, rules and regulations. అన్ని చట్టాలు, నియమాలు మరియు నిబంధనల పాటింపు.
Minimum Wages and Benefits **కనీస వేతనాలు మరియు లాభాలు**	Payment to workers of the minimum wage prescribed by local law or the prevailing local industry wage, whichever is higher; provision to workers of benefits that conform to the better of applicable local law or prevailing local industry standards; and payment to workers of overtime compensation in compliance with all applicable laws. స్థానిక చట్టంలో సూచించిన కనీస వేతనం మరియు అమలులో ఉన్న స్థానిక పారిశ్రామిక వేతనాలలో, ఏది ఎక్కువైతే దానిని కార్మికులకు చెల్లించడం; వర్తించు స్థానిక చట్టంలో లేదా అమలులో ఉన్న స్థానిక పారిశ్రామిక ప్రమాణాలలో సరితూగే లాభాలను కార్మికులకు వర్తింపచేయడం; కార్మికులకు ఓవర్ టైం పరిహారం కూడా అమలులో ఉన్నఅన్ని చట్టాలకు అనుగుణంగా చెల్లించడం.
Maximum Working Hours **గరిష్ట పని గంటలు**	Overtime shall be limited to a level consistent with humane and productive working conditions. Workers shall not be required, on a regularly scheduled basis, to work in excess of 60 hours (or lower if prescribed by local laws or local industry standards) per week; and, generally, workers shall be provided with at least one day off in seven. ఓవర్ టైం, పనిలో ఉత్పాదనను పెంచే పరిస్థితులకు మరియు మానవతా దృక్పధం కలిగిన పని నియమాలకు అనుగుణమైన స్థాయిలో ఉండాలి. కార్మికులు, ఒక క్రమబద్ధమైన ప్రాతిపదికన వారానికి 60 పని గంటల కంటే అధికంగా పని చేయవలసిన అవసరం ఉండకూడదు (స్థానిక చట్టాలు లేదా స్థానిక పారిశ్రామిక ప్రమాణాల ప్రకారం తక్కువగా వుంటే, ఆ ప్రకారం గాని); మరియు సాధారణంగా, ఏడు రోజులలో కనీసం ఒక రోజు సెలవు దినంగా పరిగణించాలి.
No Forced Labor **నిర్బంధ కార్మికుల పై నిషేధం**	Prison, indentured, bonded, involuntary, slave labor or labor obtained through human trafficking shall not be used. కారాగారంలో ఉన్న, ఒడంబడిక ప్రకారం ఉన్న, నిర్బంధంలో ఉన్న, ఇష్టం లేని, బానిస కార్మికులను లేదా అక్రమ మానవ రవాణా ద్వారా పొందిన కార్మికులను ఉపయోగించరాదు.
No Child Labor **బాల కార్మికులు నిషేధం**	All workers shall be at least the local minimum legal working age or ILO standard, whichever is higher. అందరు కార్మికుల వయస్సు స్థానికంగా చట్టబద్ధమైన పని చేయగలిగిన కనీస వయస్సు గాని లేదా ప్రపంచ కార్మికుల సంస్థ (ILO) ప్రమాణాల ఆధారంగా గాని ఏది ఎక్కువైతే, దాని ప్రకారం ఉండాలి.
Health and Safety **ఆరోగ్యం మరియు భద్రత**	The work environment shall be safe and healthy. పని చేయాల్సిన వాతావరణం సురక్షితమైనదిగా మరియు ఆరోగ్యకరమైనదిగా ఉండాలి.
Nondiscrimination **తరతమ భేదాల పాటింపు పై నిషేధం**	Workers shall be selected only on the basis of their ability to do the job and not on the basis of other personal characteristics or beliefs. కార్మికుల యొక్క ఎంపిక, ఇతర వ్యక్తిగత లక్షణాలు లేదా నమ్మకాల ఆధారంగా కాక కేవలం వారి పని సామర్థ్యం ఆధారంగానే ఉండాలి.
No Corporal Punishment **శారీరక దండనపై నిషేధం**	Neither corporal punishment nor any other form of physical or psychological coercion shall be used against workers. ఏ విధమైన శారీరక శిక్ష గాని, ఏ ఇతర రూపంలో ఉన్న భౌతిక లేదా మానసిక బలప్రయోగం గాని కార్మికులకు వ్యతిరేకంగా ఉపయోగించరాదు.
Freedom of Association **సంఘముగా ఏర్పడడానికి స్వేచ్ఛ**	The lawful exercise of workers' rights of free association shall be respected and not restricted or interfered in, and workers lawfully exercising those rights shall not be threatened or penalized. కార్మికులకు చట్టపరంగా స్వేచ్ఛగా సంఘముగా ఏర్పడడానికి గల హక్కులను గౌరవించాలి మరియు వాటిలో జోక్యం గాని పరిమితుల విధించడం గాని చేయకూడదు మరియు తమ హక్కులను చట్టబద్ధంగా ఉపయోగిస్తున్న కార్మికులను బెదిరించడం గాని, జరిమానా విధించడం గాని చేయరాదు.
Anti-Corruption/ Anti-Bribery **అవినీతి-వ్యతిరేకత/ లంచగొండితనం-వ్యతిరేకత**	Suppliers must comply with all applicable anti-corruption and anti-bribery laws, rules and regulations. వర్తించే అన్ని అవినీతి-వ్యతిరేక మరియు లంచగొండితనం-వ్యతిరేక చట్టాలను, నియమాలను మరియు నిబంధనలను సరఫరాదారులు తప్పక పాటించాలి.
Environment **వాతావరణం**	Suppliers must comply with all applicable environmental laws and regulations. సరఫరాదారులు పర్యావరణానికి సంబంధించిన వర్తించే అన్ని చట్టాలు, నియమాలు, నిబంధనలను పాటించాలి.
Community Involvement **సమాజంలో ప్రమేయం**	Projects undertaken in partnership with community groups, or local or international NGOs, particularly those that address educational opportunities for younger people employed in production facilities, shall be encouraged and supported. ఉత్పత్తి సౌకర్యాల రంగంలో పని చేస్తున్న యువకులకు విద్యారంగంలో అవకాశాలు కల్పించే కమ్యూనిటి సమూహాలు లేదా స్థానిక లేదా అంతర్జాతీయ ప్రభుత్వేతర సంస్థల (NGO) భాగస్వామ్యంతో పని చేస్తున్న ప్రాజెక్టులకు మద్దతు ఇవ్వాలి మరియు ప్రోత్సహించాలి.
Access **ప్రవేశ అనుమతి**	For the purpose of monitoring compliance with our policies, the company, subcontractors and its agents shall be given unrestricted access to all production facilities and dormitories and to all relevant records, whether or not notice is provided in advance. ముందుగా సూచన ఇచ్చినా, ఇవ్వకపోయినా, కంపెనీకి, దాని యొక్క కాంట్రాక్టర్లకు, ఏజెంటులకు, కంపెని యొక్క విధానాల నిబద్ధతను పర్యవేక్షించడం కోసం, అన్ని విశ్రాంతి గదులకు ఉత్పత్తి కేంద్రాలకు మరియు సంబంధిత రికార్డులకు అనియంత్రిత ప్రవేశ అనుమతి ఇవ్వబడాలి.
Sub-contracting **సబ్-కాంట్రాక్టింగ్**	Unauthorized subcontracting is prohibited. All subcontracting must be pre-approved by Independent Production Services. అనధికార సబ్ కాంట్రాక్టింగ్ నిషేదించబడినది. అన్ని సబ్ కాంట్రాక్టింగ్ లకు Independent Production Services వారిచే తప్పక ముందస్తు-ఆమోదం పొందాలి.

VICTORIA'S SECRET

PINK